# బతుకమ్మ

14 జనవరి 2024

## లోపలి కమ్మల్లో..




7 నయా మాల్



14 కల కాదు.. నల్లమల!

16 కథ..

22 జాయ సేనాపతి..

కవర్ స్టోరీ




కార్పొరేట్ పందెంకోళ్లు!

పందెం కోడికి.. దమ్మున్న పోషకుడు కావాలి. స్టార్టప్‌కు.. సొమ్మున్న ఇన్వెస్టర్ ఉండాలి. పందెం కోడికి చురకత్తి ఆయుధం. స్టార్టప్‌కు వ్యూహమే అక్షౌహిణుల సైన్యం. పందెం కోడి సత్తా చాటుకోడానికి సంక్రాంతి పండుగే సరైన సీజన్.

8



ఫ్యాషన్ ముగ్గులు!

5


ఆత్మీయ వాక్యం

## సూర్యుడి సంచారాన్ని బట్టి...




సంక్రాంతి... మిగిలిన పండుగల్లా ఒకే తిథినాడు రాదు. సూర్యుడి సంచారాన్ని బట్టి జరుపుకొంటారు కాబట్టి, ఇలా జరుగుతుంది. సూర్యుడు ఆరు నెలలపాటు దక్షిణాయనంలో ఉండి ఉత్తరాయణానికి ప్రయాణమవుతాడు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగను చేసుకుంటారు. ఇది సాధారణంగా మార్గశిరంలోగాని, పుష్యమాసంలో గాని వస్తుంది. సంక్రాంతి రోజు ప్రజలు పితృదేవతలకు తిలోదకాలు విడుస్తారు. నువ్వుల పిండితో శరీరాన్ని రుద్దుకుని స్నానం చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో సంక్రాంతి మూడు రోజుల పండుగ. మొదటి రోజు భోగి, రెండో రోజు సంక్రాంతి, మూడో రోజు కనుము. ఈ రోజుల్లో ఇంటి ముందు అలికి, రంగురంగుల ముగ్గులు పెడతారు. వాటి మధ్యలో ఆవుపేడతో గొబ్బెమ్మలు చేసి, రకరకాల పూలతో అలంకరిస్తారు. వాటి పక్కనే నువ్వులు, బియ్యం, రేగు పండ్లను కూడా పెడతారు. ప్రతిరోజూ నువ్వులు అద్దిన రొట్టెలను తింటారు. సజ్జలు పండే ప్రాంతాల్లో సజ్జలు– నువ్వుల రొట్టెలు భుజిస్తారు. సజ్జలు, నువ్వులు ఉష్ణాన్ని కలిగిస్తాయి. కాబట్టి సజ్జ రొట్టెలు చలికాలంలో చాలామంచివి. ఇక సంక్రాంతినాడు వివిధ రకాలైన కూరగాయలు కలిపి వండుకుంటారు. బ్రాహ్మణులకు కూరగాయలు, ధాన్యం, దక్షిణ ఇచ్చి గౌరవిస్తారు. జ్యోతిశశాస్త్రపరంగా చూస్తే... సంక్రాంతి నెలకు ఓసారి వస్తుంది. జ్యోతిశశాస్త్రంలో 12 నక్షత్రరాశులను ఏర్పాటుచేశారు. ఒక్కొక్క మాసంలో సూర్యుడు ఒక్కో రాశిలో ప్రవేశిస్తాడు. ఆయా రాశుల పేర్లతో సంక్రాంతిని వ్యవహరిస్తారు. వీటిలో ముఖ్యమైనది మకర సంక్రాంతి. అంటే ఈ రోజున సూర్యుడు మకర రాశిలో ప్రవేశిస్తాడు. మకర సంక్రాంతి నుంచి సూర్యుడు ఉత్తరం వైపు సంచరించడం మొదలుపెడతాడు. అందుకే ఈ కాలాన్ని ఉత్తరాయణం అంటారు. ఇక సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశిస్తే దాన్ని కర్కాటక సంక్రాంతిగా పిలుస్తారు. ఇక్కడినుంచి సూర్యుడు దక్షిణం వైపు ప్రయాణం మొదలుపెడతాడు. ఇది దక్షిణాయనం. రెండు ఆయనాలు ఆరు నెలల చొప్పున సంవత్సరం పూర్తవుతుంది. ఉత్తరాయణం దేవతలకు, దక్షిణాయనం పితృదేవతలకు ముఖ్యమని భావిస్తారు.

• **సురవరం ప్రతాపరెడ్డి**

(‘హిందువుల పండుగలు’ పుస్తకం ఆధారంగా)


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

**పోస్టు ద్వారా**

**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

**ఈ-మెయిల్ :** sunmag@ntnews.com